# మిరప సాగు-

## నారు మొదలు పంటవరకు వాడవలసిన ఎరువులు తీసుకోవలసిన జాగ్రత్తలు

పి. లక్ష్మీనారాయణరెడ్డి
కోట

కొత్తపేటలో మిరప చెట్లు వేస్తున్నాము. కాని అచ్చటకు ఎరువుపోయుటకు వీలులేదు. కావున దుక్కిలో ఏ రసాయనికఎరువు వేయాలి? తరువాత వరుసక్రమంగా ఏఏ ఎరువులు ఎంతెంతవేయాలి? ఏఏతెగుళ్లువస్తాయి? వాటికి ఏఏ మందులుచల్లాలి? ఎన్నిరోజుల నారువేస్తే మంచిది?

గొల్లవాడా, గొల్లవాడా ధాన్యం ఎక్కడవున్నది? అనిఅంటే నా గొర్రెముడ్డిలో వున్నదని అంటారట. అందుకే మిరపకు ఎకరమునకు 2000 మొదలు 4000 వరకు గొర్రెలమందకట్టిస్తే అమృతంలా పని చేస్తుంది.

**సందేహాలు-సమాధానాలు**
నిర్వహణ:
**శ్రీ ఆల్తూరు కోటారెడ్డి**

ఎరువువెంపలివేస్తే ఎదిగిందే పైరని కూడ వినియుంటారుకదా! కావున మీ సారాన్నిబట్టి దుక్కిలో ఒక ఎకరమునకు 20 బండ్లకు తగ్గకుండా చివికిన పశువుల ఎరువు, అవసరమైతే వేరుశనగ, వేపగింపిండ్లు (500 పా. వరకు మెట్టపైరుకు, 1000 పా. వరకు నీటివసతిగల పైరుకు) వేయుట శ్రేష్టము.

పిల్లిపెసర, మేడపెసర లేక జనుము తొలాకు పైర్లను పూతకువచ్చినపిమ్మట దున్ని పైరు పెట్టిన లడ్డులాగుంటుందని అన్నిప్రాంతాలరైతుల అనుభవం తెల్పుతుంది.

పేడపెంట దొరికిపోకుండానే కేవలం కృత్రిమఎరువులను నమ్ముకొని సామాన్యంగా యెవరు ఈపైరు పెట్టరుగనుక ఇంత వుపోద్ఘాతం అవసరమైంది. పాపం! మీ నీటిలో రాస్తాకూస్తా గబ్బుకలిసే అవకాశం లేదుకాబట్టి వేయాల్సిన రసాయనపు ఎరువులను వివరిస్తాను.

**రైతులోకం**

### ఎరువులు

నీటిఅడుగున పైరు క్షేమగ్గా అవుతుందని ప్రతీతి. కాని మీ నేలలో ఎంత సత్తావుందో తెలియకుండానే సలహా యివ్వవలసివస్తున్నది. సమయానుకూలంగా దోసు సవరించుకోగలరని భావిస్తాను.

మొత్తంమీద మెట్టపైరైతే 60 పౌన్లు నత్రజని, 30 పౌన్లు భాస్వరికామ్లము, 50 పౌన్లు పొటాష్; నీరుకట్టి వండించే పక్షంలో నత్రజనిమటుకు 200 పౌన్ల వరకు, తక్కిన్నావి పైమాదిరిగనే (30 భా, 50 పొ.) వేయాల్సివుంటుంది.

రెండు సేదవల్లోను భాస్వరము, పొటాషులను దుక్కిలో వెదజల్లి; నత్రజనిని దఫాలుగా కొంత దుక్కిలో, మరికొంత త్రవ్వకాలలోను, మిగతా కాపుమీద నీలు చూసుకొని అవ్వుడవ్వుడు పద్ధతిగా వేయుటమేలు.

వాన, భూమిలోని పదును కనుగుణ్యంగా మెట్టపైరైతే నత్రజనిని మూడు దఫాలుగాను, నీరుపెట్టే పైరునకు నాలుగైదు పర్యాయములు వేసిన సత్ఫలితాలు వస్తాయి.

మనకుదిక్కే కొన్నిరసాయనపు ఎరువులలోగల నీటిలోకరుగు వృక్షాహార పదార్థముల (నత్రజని, భాస్వరము, పొటాష్) విలువలు వురామరికగా దిగువ వివరిస్తున్నాను.

(అ) సూపర్ ఫాస్ఫేటు-16 నుంచి 20 శాతం భాస్వరికామ్లము
(ఆ) మూరేట్ ఆఫ పొటాష-58 నుంచి 60 శాతం పొటాష
(ఇ) యూరియా-44 నుంచి 46 శాతం నత్రజని
(ఈ) అమ్మోనియం సల్ఫేటు-20 శాతం నత్రజని
(ఉ) అమ్మోనియం సల్ఫేటునైట్రేటు-26 శాతం నత్రజని
(ఊ) కాల్షియం అమ్మోనియం నైట్రేటు-20 శాతం నత్రజని (ఈమధ్యవచ్చే కాల్షియం నైట్రేటులో 28 నుండి 30 శాతం నత్రజని వుంటున్నదట)
(ఋ) అమ్మోనియం ఫాస్ఫేటు-20 శాతం నత్రజని, 20 శాతం భాస్వరముంటుంది.

### ఎరువుల వాడకం

మిరపకు మొదటినుంది కొనవరకు ఈ ఎరువుల వాడకంలో అనుసరించవలసిన పద్ధతులు, దిట్టాలు ఇవీ-

సేంద్రియపుఎరువులతోనే నారును పుష్టిగా పెంచుకొనవచ్చును. రసాయనపు ఎరువుల ప్రస్తావనకు పోవుట మంచిది కాదు. నారు ఎక్కిరాక, గిటకబారి,కొక్కిరిస్తుంటే సెంటుకొక పౌను నత్రజని దామాషాన నీటిలో కలిపి అతి జాగ్రత్తగా వాడవలసి వుంటుంది. నేరుగావేయరాదు. ఆకులమీద అసలు పడకూడదు. పైన చెప్పిన శ్రద్ధ తీసుకోకున్న నారు కమిలి నాశనమౌతుంది. ప్రాథమిక పరిజ్ఞానము లేక రసాయనపుఎరువులను నారుమడికి వాడి నారు తెలిసే బోలెడంతమంది నష్టపడిపోయినారు.

నాటే ముందు దుక్కిలో వేయాల్సిన ఎరువుల సంగతికొస్తాము. దిల్లిమిక్చర్లు వుండనేవున్నవికదా! లేకున్న విడివిడిగా దిక్కే ఎరువులు వేసుకోవచ్చును.

ఎకరమునకు దుక్కిలో చల్లవలసిన ఎరువులు:-

100 కిలోల సూపర్‌ఫాస్ఫేటు; రమారమి ఒక కట్ట అనగా 100 కిలోల మూరేట్ ఆఫ్ పొటాష (ఈపొటాషును మన నేలలలో రెండు సంవత్సరముల కొక పర్యాయమువేస్తే చాలునని అనుభవం చెప్తుంది).


అమోనియం ఫాస్ఫేటు దొరికితే ఒకటిన్నర కట్ట (30న : 30ఫా) వేస్తే అమోఘంగా వుంటుంది. ఇంతవరకు రెండు అయిటములు పూర్తిఅయినట్లు! నీటివసతిగల పైరుకు ప్రతిసారి ఎరువువేసిన వెంటనే నీరు పెట్టవలెను. అంటు తడికూడ అవసరముంటుంది; మిరపకు నీరు మిక్కుటంగా కట్టరాదు.

### సస్యరక్షణ కార్యక్రమం

నారుమడిగా వుపయోగించు నేలపైన తుక్కు దొక్కును కాల్చిన క్రిమికీటకాదులు

—కొరవ 8 వ పేజీలో

**రైతులకు విజ్ఞప్తి**
వరి-వేరుశనగకు కావలసిన ప్యాకీకంపెనీవారి
**F. C. V. మిక్చర్లు**
ప్యాడి మిక్చర్ - సూపర్ ఫాస్ఫేటు -
అమ్మోనియం ఫాస్ఫేటు మున్నగు యెరువులు,
గమాక్సిన్ - యెండ్రిన్
మున్నగు పైర్ల పీడలమందులు మావద్ద దొరకును.
**దర్శి గురుస్వామిసెట్టి అండ్ కో.,**
(హోల్‌సేల్ అండ్ రిటైలు యెరువుల వ్యాపారులు)
సంతపేట—నెల్లూరు
పోస్టుబాక్సు నెం. 55. ఫోను :: 417.



మైసూరు రాష్ట్రంలో ఒక గ్రామీణ దృశ్యం

**కథ**

# నిర్ణయం

సూర్యభగవానుడు యింకా నిద్రలేవలేదు. మూర్తి నిద్రలేచాడు. చాలా హుషారుగా వున్నాడు. త్వరత్వరగా స్నానం ముగించాడు. బెంగాలీబాబులా ధోవతి కట్టాడు. సిల్కు లాల్చి వేసుకున్నాడు. లాల్చి మోచేతులవరకు మడిచాడు.

కృష్ణభగవానుడు సత్యభామ శయనాగారంవదలి, రాధ ప్రేమ మందిరానికి ప్రవేశించినట్లు, సూర్యభగవానుడు రాత్రంతా గడపిన భూదేవి హృదయ మందిరం వదలి, ఆకాశపు అంతఃపురానికి పయనం సాగించాడు. చూతగా కిరణపుంజాలు చూసుకపోతున్నాయి. సూర్యభగవానునికి స్వాగతంచెప్తూ, అతని పాదాలకు నొప్పితగలకుండా, తూర్పుదిక్కున తెల్లని మేఘాలను మెత్తని తివాసీలగా పరచింది, ఆకాశం.

మూర్తి, శాంతయింటికి వెళ్ళాడు. అందంగా అలంకరించుకొని అమిత వుత్సాహంగావుంది శాంత. ఆమె అందం ప్రాతఃకాలంలా నవనవంగా ప్రసన్నంగావుంది.

శాంత చిరునవ్వుతో ఆహ్వానించింది మూర్తిని. శాంత చిన్నగా ఎలా నవ్వుతుందో, మాటల్లో మాధుర్యం ఎలా చిమ్ముతుందో ఆలోచించుకుంటూ పోయిన మూర్తికి, శాంత చిరునవ్వు మనస్సుకు ఉత్సాహం కలిగించింది.

మూర్తి రెండు సంవత్సరాలనుండి, తిరుపతిలో కాలేజి లెక్చరరుగా పనిచేస్తున్నాడు. శాంత అదే కాలేజిలో ఆరు మాసాల క్రితం ట్యూటరుగా చేరింది. మూర్తి ఎవ్వరితోను అనవసరంగా మాట్లాడేవాడుకాదు. అతని ముఖంలో యెవ్వరూ పేదో తెలియని శోకం ఛాయలా కనిపిస్తూవుంటుంది. అది అతని ముఖానికి ప్రత్యేకమైన అందాన్ని సూర్పుతుంది.

శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు

ఒకరోజు అతనికి శాంతతో పరిచయమైంది. అప్పటినుంచి యిద్దరూ కలిసి తిరుగుతూవుండేవారు. ప్రతి ఆదివారం వుదయాన్నే తిరుపతి కొండపైకి రోడ్డుపైనే ఒకమైలు నడచి వెళ్లేవారు. ప్రశాంతమైన ఆ ప్రకృతి వాతావరణంలో హాయిని పొందేవారు.

అలాగే ఆరోజుకూడా ఆదివారం కావటంవల్ల యిద్దరూ కొండపైకి బయలుదేరారు. ఒక మైలు నడచివెళ్ళి ఒక గుట్టమీద కూర్చున్నారు. పుణ్యస్థలి తిరుపతి పట్టణం అంతర్భాగం యిరావున్నా పైభాగం అందంగా కనుపిస్తూవుంది వారికి.

చల్లనిగాలి చేరువనువచ్చి మెల్లగావెళ్తూ

—కొరవ 10 వ పేజీలో

